జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

శుక్రవారం | 7 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 4


## దీపాదాస్ మున్షితో సమావేశమైన మంత్రి తుమ్మల



## సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం

# ప్రతి ఒక్కరి హక్కు



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**రోగులకు స్వాంతన కలిగించేలా వైద్యులు సేవలు అందించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.సిడి క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్.సి.డి. విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు, వృద్ధాప్య సేవలు, మానసిక సమస్యలు,


మిగతా 2 లో..



## రూరల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ కి

# బిగ్ షాక్

**మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న బి ఆర్ ఎస్ నాయకులు**



**పాలేరు ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ మెంబర్ షేక్.దావూద్, మండల బి.ఆర్.ఎస్ నాయకులు పప్పుల.రమణ పలు బి.ఆర్.ఎస్ కుటుంబాలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ ఆద్వర్యంలో హైదారాబాద్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెంపుల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు షేక్ మాలి, పఠాన్ మాల్సుర్, షేక్ కరీం, షేక్ యాకుబ్ పాషా, హైమత్ షేక్, పప్పుల ఫణి కుమార్, మధు, షేక్ దాదాసాహెబ్, షేక్ అజహర్, షేక్ మౌలాలి, షేక్ సుభాని కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.



## పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లను

# ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**

కీలకమైన రెండు వేర్వేరు హత్య కేసులోని నిందుతులు చేసిన నేరం నుండి తప్పించుకోకుండా ప్రాసిక్యూషన్ తరపున వాదించి నిందుతులకు శిక్షపడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఏ.శంకర్ (జిల్లా కోర్టు) బి.కృష్ణమోహన్ (ఎస్సీ ఎస్టీ కోర్టు) ముదిగొండ, తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు అదనారయణ, భద్రాజీ, హెూంగార్డు యూసుఫ్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించారు. బార్య హత్య కేసులో ముదిగొండ మండలం బాకాపురం తండాకు చెందిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ తేజావత్ ఉపేందర్ నాయక్,

## సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం

# ప్రతి ఒక్కరి హక్కు

కిడ్నీ, కాలేయ సమస్యలు, నోటి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎన్.సి.డి. క్లినిక్ ద్వారా గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్), రొమ్ము, నోటి క్యాన్సర్, మధుమేహం, పక్షవాతం, గుండెపోటుకు ఎటువంటి చికిత్స తీసుకోవాలి, వ్యాధి గుర్తింపు వంటి అంశాలపై దృష్టి సారించి పని చేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ వార్డు, ఫిజియోథెరపీ, మందులు అందించే గది, క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డు, గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడ ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు పోషకాలతో కూడిన ఆహారం ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ ఆసుపత్రి మొత్తం తిరిగి భవనాలను పరిశీలించారు. కావాలసిన వసతి ఏర్పాట్లపై పార్కింగ్, టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. హాస్పిటల్ వద్ద ప్రధాన గెట్ ప్రక్కన పార్కింగ్ స్థలం, సఖి కేంద్రం ప్రక్కన విశాలమైన పార్కింగ్ తో ఇన్, అవుట్ గేట్లతో నిర్మాణాలకు అధికారులకు కలెక్టర్ మ్యాపింగ్ చూపెట్టారు.

అనంతరం హస్పిటల్ ప్రాగంణంలో సఖి కేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. కోర్టు కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ రాంబాబు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లను

## ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్

అతడి తల్లి పద్మకు జీవిత ఖైదు విధిస్తూ ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. రాజగోపాల్ బుధవారం తీర్పు వెల్లడించారు.అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాలో భూమి గొడవలు, పాత కక్షల నేపథ్యంలో మద్యంలో విషం కలిపి ముగ్గురిని హత్యచేసిన కేసులో తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాకు చెందిన బోడ చిన్నాకు జీవితఖైదు విధిస్తూ ఖమ్మం మూడో అదనపు సెషన్స్ కోర్టు జడ్జి డి.రాంప్రసాదరావు మంగళవారం తీర్పు చెప్పారు.ఈ నేపథ్యంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో కేసుల నుండి నిందుతులు తప్పించుకోకుండా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అకాంక్షించారు.

## దీపాదాస్ మున్షితో సమావేశమైన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షితో గురువారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించాలని దీపాదాస్ మున్షి మంత్రి తుమ్మలకు సూచించారు. ఈ సమావేశంలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు.

## క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న విద్యార్థినులకు అభినందనలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సీఎం కప్ ఫుట్ బాల్ పోటీ విజేతలను అభినందించిన కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్ ను, కలెక్టరేట్ లో సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలలో విజేతలైన వివిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలో విజయం సాధించడం, ఖేలో ఇండియా స్థాయిలో అండర్ 13,15,17 గ్రూప్ లలో రన్నర్స్ గా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించేలా తీర్చిదిద్దిన టీమ్ కోచ్ మాధురీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జరిగే అనేక పోటీలలో సైతం రాణించి మంచి ఫలితాలు సాధించాలని, క్రీడాకారులకూ అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఆదర్శ కుమార్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.



## ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వివిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి, పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా గ్రౌండ్ లెవెలింగ్ చేయడం, ఎర్ర మట్టి వేయడం, ఎటువంటి రాళ్ళు లేకుండా గ్రౌండ్ ను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రౌండ్ లో ఉన్న పెద్ద చెట్లను తొలగించవద్దని, అక్కడ కూర్చోని గేమ్ చూసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి నీరు గ్రౌండ్ లోకి రాకుండా డ్రైయిన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక అందించాలని అన్నారు. పాత భవనాల డిమాలిషన్ కు సైతం ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గ్రౌండ్ కు కాంపౌండ్ వాల్ ఉందని అధికారులు తెలిపారు. గ్రౌండ్ లో ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా అవసరమైన నెట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రౌండ్ లెవెలింగ్ చేసి, అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కోచ్ ఆదర్శ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించుట కోసం ఎంపిక శిబిరాలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు ప్రత్యేక శిబిరాలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుటకు ప్రత్యేక ఎంపిక శిబిరాలను ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 10న ఖమ్మం ఎన్.ఎస్.పి. క్యాంప్ రోడ్డులోని రోటరీ క్లబ్ లో, ఫిబ్రవరి 11న సత్తుపల్లి లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఫిబ్రవరి 12న మధిర రైతు వేదికలో, ఫిబ్రవరి 13న వైరా రైతు వేదికలో, ఫిబ్రవరి 14న పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం గురువైగూడెం రోడ్డు కూసుమంచి రైతు వేదికలో ప్రత్యేక ఎంపిక శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ఎంపిక శిబిరాలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతాయని అన్నారు. వయోవృద్ధులకు చేతి కర్రలు, వాకర్స్, వినికిడి యంత్రాలు, అలాగే శారీరక దివ్యాంగులకు అవసరమగు చార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, కాలిపర్, కృత్రిమ అవయవాలు అలింకో సంస్థ నిపుణుల సహకారంతో అర్హులకు అందజేయడం కోసం ఎంపిక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందుటకు 16 సంవత్సరాలు పైబడి 80 శాతం వైకల్యం ఉన్నవారు, వయో వృద్ధులు సంవత్సర ఆదాయం లక్షా 80 వేలు, శారీరక దివ్యాంగులు 2 లక్షల 70 వేలు ఆదాయం మించకుండా ఉండాలని, శిబిరానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, వయస్సు ధృవీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బి.పి.ఎల్. రేషన్ కార్డు, వైకల్యం ధృవీకరణ పత్రం వెంట తీసుకొని రావాలని, అర్హత వైకల్యం గల దివ్యాంగులు మాత్రమే హాజరు కావాలని, అర్హత లేని శారీరక దివ్యాంగులు, ఇతర కేటగిరి దివ్యాంగులు వచ్చి క్యాంపు వద్ద ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బానోత్ గరు నాయక్ కు నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ నాయకురాలు.

**కారేపల్లి, ఫిబ్రవరి 6, ప్రజా జ్యోతి.**

సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి పైల్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బానోత్ గరు నాయక్ (42) అనారోగ్యంతో గురువారం మరణించినాడు.ఆయన మరణించిన విషయము తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల గురునాయక్ పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీపట్లవిధేయత, ఇతర పార్టీలుఅనేక రకాలుగా ఇబ్బందులు పెట్టిన కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకునిగా ఈ ప్రాంత సమస్యలపై పోరాడుతూ గరు నాయక్ నిజమైన కాంగ్రెస్ వాదిగా నిలిచారని, వారి మరణం పార్టీకి, ప్రాంత అభివృద్ధికి లోటనీ వారి ఆశయ సాధన కోసం, వారి కుటుంబానికి పార్టీ ఎప్పుడూ కూడా అండగా ఉంటుందని వారి పవిత్ర ఆత్మకుశాంతి కలగాలని,కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ సక్రంనాయక్,తారాచంద్, సూర్య,రవి,దేవు,శంకర్,మంగ్య రాములు, బాల, ఆదినారాయణ నరసింహారావువీసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి అంటే త్యాగం, మంచితనం..

## తీన్మార్ మల్లన్న అవాకులు పేలితే ఊరుకోం..

### రెడ్డి సంఘం తల్లాడ మండల అధ్యక్షులు కర్నాటి లక్ష్మారెడ్డి

**తల్లాడ, ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి న్యూస్):**

సమాజంలో రెడ్డి అంటే త్యాగం, మంచితనం అని, అన్ని వర్గాలను ఆదరించే రెడ్ల కులంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని రెడ్డి సంఘం తల్లాడ మండల అధ్యక్షులు కర్నాటి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. గురువారం తల్లాడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తీన్మార్ మల్లన్న రెడ్ల కులంపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. చరిత్ర కాలం నుండి రెడ్లు ఇతర కులాలను గౌరవిస్తూ, అభిమానిస్తూ ఎంతో దాతృత్వం చేసేవారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలు ఆదరించి అభిమానించే తమకు అధికారాన్ని కట్టబెట్టారన్నారు. రెడ్ల చరిత్ర గురించి తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. 40 ఏళ్ల రాజకీయ నేపథ్యం కలిగిన ఆర్ కృష్ణయ్య, మందా కృష్ణ మాదిగ ఇటువంటి వ్యాఖ్యలు ఎన్నడు కూడా చేయలేదన్నారు. తీన్మార్ మల్లన్నకు రెడ్లు పెట్టిన భిక్షే తన పదవి అన్నారు. మూరు?దులా మాట్లాడవద్దని, నీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు అందరికీ తెలుసన్నారు.



మరోసారి తప్పుడు వ్యాఖ్యలు చేస్తే నీకు రాజకీయ సమాధి కట్టడం ఖాయమని హెచ్చరించారు. ఈ సమావేశాల్లో రెడ్డి సంఘం నాయకులు గొడుగునూరి లక్ష్మారెడ్డి, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, వేమ రెడ్డి వెంకట నారాయణరెడ్డి, సీతారామిరెడ్డి ఉన్నారు.

# దోపిడీ వ్యవస్థపై పోరాటమే కమ్యూనిస్టుల లక్ష్యం.



**కారేపల్లి,ఫిబ్రవరి 6, ప్రజా జ్యోతి.**

సమాజంలో జరుగుతున్న ఆర్థిక,సామాజిక, దోపిడి వ్యవస్థలపై వ్యతిరేకంగా పోరాడటమే కమ్యూనిస్టుల కర్తవ్యం అని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ రాచర్ల శేఖరం 22వ వర్ధంతి పార్టీ మండల కమిటీ సభ్యులు అజ్మీర శోభన్ అధ్యక్షతన నిర్వహించారు.రాచర్ల శేఖర్ స్థూపం వద్ద జెండాను పార్టీ సీనియర్ నాయకులు పోతురాజు చంద్రరావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నరేంద్ర మాట్లాడుతూ ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,కంప్యూటర్,శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతుందని పాలకులు చెబుతున్న ఇంకా మహిళలపై అత్యాచారాలు,పరువు హత్యలు,అగ్రకుల దురహంకారం జరుగుతున్నాయని వీటితో పాటుగా కార్మికుల శ్రమదోపిడి దీనిలో భాగమేనన్నారు.ఎనిమిది గంటల పని దినాన్ని ఉల్లంఘించడం ఈ పని దినంపై కార్పొరేట్ శక్తుల వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక ఆర్థిక దోపిడీకి నిదర్శనాలని వీటిని పాలకులు సమర్థిస్తున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగం,ఉపాధి హామీ,విద్య వైద్య రంగాలు,నిరుద్యోగ సమస్య పరిష్కారం వాటికి నిధులు సరిపోను కేటాయించలేదని భీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు,ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ,ప్రైవేటీకరణ వంటివి ఇవన్నీ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ప్రధాని,ఆర్థిక మంత్రి ఇది పేదల బడ్జెట్ అని చెబుతున్నప్పటికీ సరైనది కాదని కే.నరేంద్ర పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులను తగ్గించడం కోసం అనేక రకాల ఆంక్షలు పెట్టి పేదలకు అన్యాయం చేస్తున్నదని వీటికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటం కమ్యూనిస్టుల నేటి కర్తవ్యం అని ఉద్యుతమైన పోరాటాలకు సిపిఎం పార్టీ పిలుపునిస్తున్నదని కే నరేంద్ర పేర్కొన్నారు.ఈ వర్ధంతి సభలో పార్టీ మండల కమిటీ సభ్యులు వల్లే బోయిన కొండలరావు,సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్,పార్టీ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య,ఎరిపోతు భద్రయ్య,భారతలక్ష్మి సురభి నరేష్,మాలోత్ హనుమ,రాచర్ల రాంబాబు,మాలోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకకు హాజరైన మట్టా



**కల్లూరు ఫిబ్రవరి 06(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని రఘునాథగూడెం గ్రామానికి చెందిన పర్సా వెంకటేశ్వరరావు, రమాదేవిల కుమార్తెలు లక్ష్మీ యశ్విని,డాలు ప్రియ ల ఓణీల వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు,కాస్త్రాల నరేంద్ర,భాగం ప్రభాకర్ చౌదరి,ఆళ్లకుంట నరసింహారావు,మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పశువులు రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు



**కల్లూరు ఫిబ్రవరి 06(ప్రజా జ్యోతి):**

రాజమండ్రి నుండి హైదరాబాదుకు అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు.ఎస్సై హరిత తెలిపిన వివరాల ప్రకారం అశోక్ లేలాండ్ (ఏపీ 39 యు 7599) వాహనంలో అక్రమంగా పశువులను రవాణా చేస్తున్నట్లు సమాచారం రావడంతో వాహనం సీజ్ చేయడంతో పాటు,ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి,పశువులను పాల్వంచ గోశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## సింగరేణి మండలానికి బి.టి రోడ్లు మంజూరు పట్ల ఎంఎల్ఏ కు కృతజ్ఞతలు.

### కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.

**కారేపల్లి,ఫిబ్రవరి 06, ప్రజా జ్యోతి.**

సింగరేణి మండలంలో సుమారు 8 కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావులు కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని భాగ్యనగర్ తండా,గేట్ రే లకాయలపల్లి,జైత్రం తండా,బజ్యా తండా తదితర గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.మరింత అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే విడతల వారిగా గ్రామాలపై అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుండి అధిక నిధులు మంజూరు చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు దేగల ఉపేందర్, తొగర శ్రీను,మద్దిబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత




**పెనుబల్లి, ఫిబ్రవరి 06, (ప్రజాజ్యోతి):**

పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో గురువారం దారా ఉపేందర్ రావు ఇంటి వద్ద 34 సంచులలో అక్రమంగా నిర్వహించిన 17 క్వింటాల రేషన్ బియ్యం గుర్తించిన పోలీసులు దారా ఉపేందర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఉపేందర్ రావు లంకపల్లి గ్రామంలో కిరణా షాప్ నడిపిస్తూ గత కొన్ని రోజుల నుండి చుట్టుపక్కల గ్రామాల్లో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న పిడిఎస్ రైస్ ను పేదల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నాడని సమాచారం తెలుసుకున్న పోలీసులు ఉపేందర్ రావు షాపులో సోదాలు నిర్వహించగా సుమారుగా 34 సంచుల పీడీఎస్ రైస్ ను ఇంటి ముందు తరలించడానికి సిద్ధంగా ఉంచి పోలీసులకు దొరికిపోయాడు.

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి6 ప్రజా జ్యోతి.**


ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో ఇన్చార్జ్ అంతోటి శ్రీనివాస్, నాగమణి 26వ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపిన ప్రజా జ్యోతి విలేకరులు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ నిండు నూరేళ్లుఆయురా ఆరో గ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో నీతి, నిజాయితీ గల బ్యూరో గా ప్రజలకు సేవ చేస్తూ, నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నాము.



## తెలంగాణలో సాగు ప్రోత్సాహకానికి కేంద్రం చేపడుతున్న చర్యలేంటి..?-

**- లోక్‌సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి**

**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి6 ప్రజా జ్యోతి.**



తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలు అత్యధికంగా ఉన్నాయని.. ఇక్కడ సుస్థిర వ్యవసాయ ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోంది..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. అగ్రిసూర్ నిధుల ద్వారా అగ్రి స్టార్టప్ లు, గ్రామీణ సంస్థల మద్దతుకు ఎలాంటి లక్ష్యాలు పెట్టు-కున్నారని అడిగారు. దీనికి కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు.అగ్రిసూర్ ఫండ్ ద్వారా కచ్చితంగా సాగును ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. డిజిటల్ అగ్రి ఫ్యూర్ వంటి సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నట్లు- తెలిపారు.అగ్రి-టె-క్, ఫుడ్ ప్రాసెసింగ్, పశు పోషణ, మత్స్య పరిశ్రమ, వ్యవసాయ యాంత్రీకరణ కు అగ్రి స్టార్టప్ లు ఎంతో సహకరిస్తున్నాయని కేంద్ర మంత్రి చెప్పారు.

# యాదవుల ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి

**పాలేరు ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి**





పాలేరు నియోజకవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు యాదవులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని, కావాలని తమ వ్యక్తిగత స్వార్థం కోసం యాదవులను వాడుకోవద్దని, మనమంతా ఐక్యంగా ఉంటేనే రాజకీయాలు మన దగ్గరకు వస్తాయని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ముఖ్య అతిథులు అఖిల భారత యాదవ మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులుయాదవ్.టీపీసీసీ మెంబర్లు నాగ సీతారాములు, యాదవ్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్లా వాకదాని పుల్లారావు, .లింగమంతుల పెద్దగట్టు జాతర అధ్యక్షులు పోలేపల్లి నరసయ్య పేర్కొన్నారు.అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కూసుమంచిలో పాలేరు నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. వందలాదిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ నీడన ఉత్తర భారత దేశంలో యాదవులు ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, ఎంపీలుగా పనిచేశారని, ప్రస్తుతం దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారని, యాదవ మహాసభ చేపట్టిన కార్యక్రమం ద్వారానే 1992 -93 లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల సంఘాలు ఏర్పడ్డాయని, 2006లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఫెడరేషన్ ఏర్పాటయిందని, గత ప్రభుత్వం గొర్రెలకు డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇవ్వకుండా మోసం చేసిందని, అవినీతి అధికారులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వమే మోసం చేయించిందని ఆరోపించారు. అప్పుడు అడగలేని కొందరు పెద్దలు తమ వ్యక్తిగత స్వలాభం కోసం యాదవులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, అవి మానుకోవాల్సిందిగా హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కడ యాదవులు పోటీ చేసినా, ఐక్యంగా ఇతర బీసీ వర్గాలను కలుపుకొని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గొర్రెల పెంపకం దారుల యాదవుల సమస్యలపై అనేకసార్లు మంత్రులకు విన్నవించడం జరిగిందని, భవిష్యత్తులో భారీ కార్యక్రమం చేపట్టి మన డిమాండ్లను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా వక్తలు పిలుపునిచ్చారు.ఎన్సీడీసీ స్కీమును పునరుద్ధరించాలని, ఎన్ఎల్ఎం స్కీం లో బ్యాంకు గ్యారంటీ లేకుండా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని, మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ పార్టీ యాదవులకు నిధులు మంజూరు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సమచితమైన ప్రాధాన్యత నివ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం అఖిల భారత యాదవ మహాసభ కూసుమంచి మండల అధ్యక్షులు, కార్యదర్శులుగా భారీ నాగేశ్వరరావు, కాకర్ల రాము, నేలకొండపల్లి మండలం మల్లెబోయిన శ్రీనివాస్ , మన్నె కృష్ణ, ఖమ్మం రూరల్ మండలం నడికొప్పుల గోపరాజును నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిలి సతీష, డిసిసిబి డైరెక్టర్ నూకల సైదులు యాదవ్, జిల్లా మహిళా కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి గొర్రెల సంఘం అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య యాదవ్, మొ రిమేకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు భారీ సురేష్. పుట్ట ఉపేందర్. సత్తి వెంకన్న.చంద్రకాని రమణ,లిక్కి కృష్ణారావు యాదవ్, మారుతి ఎట్టయ్య, శీలం రవి, చెన్ను వెంకటరమణ జక్కుల యాదగిరి వేల్పుల సుశీల దాసరి వెంకన్న మన్నె కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువ యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా చెన్ను. వెంకటరమణ

**పాలేరు ఫిబ్రవరి 06 ప్రజా జ్యోతి**



యువ యాదవ మహాసభ కూసుమంచి మండల యూత్ అధ్యక్షుడిగా చెన్ను వెంకటరమణ నియమితులయ్యారు.ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన పాలేరు నియోజకవర్గ స్థాయి యాదవ మహాసభ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ వెంకటరమణకి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ మండలంలో తన పై నమ్మకంతో యూత్ అధ్యక్షుడిగా నియమించిన మల్లిబాబు యాదవ్ కి,యాదవ మహాసభ నాయకులకి కృతజ్ఞతలు తెలియజేశారు.మండలంలోని యాదవులు అందరినీ ఒకే తాటిపైకి తీసుకొని వచ్చి యాదవ మహాసభను బలోపేతం చేయడానికి శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు.యాదవుల సమస్యలను పరిష్కారం కోసం,ఐక్యత కోసం అధ్యక్షుల ఆదేశాల ప్రకారం నడుచుకుంటానని వెంకటరమణ సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనరసయ్య యాదవ్,జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్,మహిళ కార్యదర్శి విజయలక్ష్మి,నేలకొండపల్లి ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు యాదవ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బయ్యా వినయ్ కుమార్, శివాలయం కమిటీ డైరెక్టర్ చెన్ను రవి,చెన్ను యాదగిరి,పల్లెబోయిన శ్రీనివాస్,బారి నాగేశ్వరావు,బాలిన శ్రీశైలం,లోడిగ వెంకటరమణ,బారి సురేష్,గడ్డం నరేష్,శీలం రవి,బుర్ర వీరభద్రం,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తవ్వకాలలో కాకతీయుల కాలం నాటి కత్తి కలకలం.

**బంగారం,వజ్రాలు బయటపడినట్టు గ్రామంలో గుసగుసలు.**

**సత్తుపల్లి ఫిబ్రవరి6 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని తుంబూరు గ్రామంలో పొలం తవ్వకాలలో కాకతీయుల కాలం నాటి ఓ కత్తి బయటపడి కలకలం రేపుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అదే గ్రామానికి చెందిన రైతు పొలం లో తవ్వకాలు చేపట్టడంతో కత్తితోపాటు బంగారం వజ్రాలు బయటపడగా, కత్తిని నిర్మాణంలో ఉన్న గుడిలో పెట్టారని, బంగారం వజ్రాలను తీసుకెళ్లారని ఊరూరా,ఏ నోట విన్న అదే మాట వినిపిస్తుంది. గతంలో కూడా అదే పొలంలో వీరభద్ర స్వామి విగ్రహం లభించడం విశేషం. పురాతన కాలం నాటి గుడి ఉండటం, కాకతీయుల పాలించిన ప్రదేశం కావడంతో నిధులు ఉండటానికి ఎక్కువ ఆస్కారం ఉండే అవకాశం మెండుగా ఉంది. ఆ నోట ఈ నోట పడి అధికారుల దృష్టికి వెళ్లడంతో సంఘటన స్థలానికి తాసిల్దారు వచ్చి బయటపడిన కత్తిని పోలీస్ స్టేషన్లో భద్రపరిచి విచారణ చేస్తున్నారు.



